## జైల్లోనే కేజ్రీవాల్‌ను చంపేందుకు బీజేపీ కుట్ర

### ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపణ

న్యూఢిల్లీ, జూలై 21: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అక్కడే చంపించడానికి కుట్ర జరుగుతున్నదని పేర్కొంది. ఈ సందర్భంగా జూన్ 3 నుంచి జూలై 7 వరకు 26 సార్లు కేజ్రీవాల్ చక్కెర స్థాయిలు పడిపోయిన మెడికల్ రిపోర్టులను ప్రదర్శించింది. ఆదివారం ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ జైలులో కేజ్రీవాల్ ఆరోగ్యం క్షీణిస్తున్నా బీజేపీ నుంచి ఎలాంటి స్పందనా లేదని, కేంద్రంలోని మోదీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కేజ్రీవాల్ జీవితంతో ఆటలాడుకుంటున్నారని ఆరోపించారు. కేజ్రీ ఆరోగ్యంపై సక్సేనా, బీజేపీ ప్రభుత్వం తప్పుడు రిపోర్టులు విడుదల చేస్తూ అసత్య ప్రకటనలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

## హర్యానాలోని నుహ్‌లో ఇంటర్నెట్ నిలిపివేత

చండీగఢ్ : హర్యానాలోని నుహ్ జిల్లాలో బ్రజ్ మండల్ జలాభిషేక యాత్ర సందర్భంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు మొబైల్ ఇంటర్నెట్, బల్క్ ఎస్ఎంఎస్ సేవలను నిలిపివేయాలని ఆదేశించింది. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విటర్ ద్వారా తప్పుడు సమాచారం వ్యాపించకుండా నిరోధించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. గత ఏడాది ఈ యాత్ర సందర్భంగా హింసాత్మక సంఘటనలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది భక్తులకు భద్రత కల్పించేందుకు 2,500 మంది సిబ్బందిని మోహరించినట్లు పోలీసులు తెలిపారు. డ్రోన్ల ద్వారా ప్రతి ఒక్కరినీ నిశితంగా గమనిస్తామని నుహ్ పోలీస్ సూపరింటెండెంట్ విజయ్ ప్రతాప్ సింగ్ చెప్పారు. బ్రజ్ మండల్ జలాభిషేక యాత్ర నుహ్‌లోని నల్హర్ దేవాలయం నుంచి సింగార్‌లోని శృంగేశ్వర్ దేవాలయం వరకు జరుగుతుంది.

## మూడేండ్ల క్రితం తప్పిపోయిన వ్యక్తి..

### సీఎం యాడ్‌లో ప్రత్యక్షం

ముంబై, జూలై 21 (నమస్తే తెలంగాణ) : ముంబైలో ఓ వింత ఘటన చోటు చేసుకుంది. ఓ వ్యక్తి మూడేండ్ల క్రితం తప్పిపోగా.. అతని కోసం కుటుంబీకులు గాలించని చోటులేదు. అయితే, అనూహ్యంగా ఆ వ్యక్తి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విడుదల చేసిన 'వయో వృద్ధులకు ఉచిత తీర్థక్షేత్రాల దర్శనం' అనే ప్రభుత్వ యాడ్‌లో ప్రత్యక్షమయ్యాడు. దీంతో ఆశ్చర్యపోయిన కుటుంబసభ్యులు వెంటనే అతని ఆచూకీ చెప్పాలంటూ ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పుణె జిల్లా శిరూర్ తాలుకా వరుడే గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ విష్ణు తాంబే అనే వ్యక్తి మూడేళ్ల క్రితం కనిపించకుండా పోయాడు. దీంతో కుటుంబసభ్యులు, బంధువులు అతని కోసం రాష్ట్రంలోని అన్ని చోట్లా వెతికారు. ఎక్కడా కనిపించలేదు. కాగా, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తరపున వేసిన 'వయోవృద్ధులకు ప్రభుత్వం తరపున ఉచిత తీర్థ క్షేత్రాల దర్శనం' అనే ప్రకటన బోర్డులలో జ్ఞానేశ్వర్ తాంబే ఫొటో కనిపించింది. ఇది చూసి కుటుంబం ఆశ్చర్యపోయింది. జ్ఞానేశ్వర్ తాంబే కొడుకు భరత్ తాంబే మాట్లాడుతూ 'నాన్న కోసం మూడేండ్లుగా వెతకని చోటు లేదు. మా నాన్నని చూపిస్తే మాకు భగవంతుని దర్శనం జరిగినట్టే' అని ముఖ్యమంత్రి షిండేను వేడుకుంటున్నారు.

# రిజర్వేషన్ల కోటా తగ్గించండి

- 30% నుంచి 5 శాతానికి కుదించండి
- ప్రతిభ ఆధారంగానే 93% ఉద్యోగాలు
- బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు కీలక తీర్పు

ఆదివారం బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు ముందు గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు

ఢాకా/కోల్‌కతా: బంగ్లాదేశ్‌లో వివాదానికి, తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశంపై ఆ దేశ సుప్రీంకోర్టు ఆదివారం కీలక తీర్పు వెలువరించింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన వాళ్ల కుటుంబాలకు రిజర్వ్ చేసిన 30 శాతం రిజర్వేషన్ కోటాను 5 శాతానికి తగ్గించాలని ఆదేశించింది. 93 శాతం ఉద్యోగాలు ప్రతిభ ఆధారంగా భర్తీ చేయాలని స్పష్టం చేసింది. మిగతా రెండు శాతం ఉద్యోగాలను మైనార్టీలు, ట్రాన్స్‌జెండర్లు, వికలాంగులకు కేటాయించాలని పేర్కొన్నది. తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గత కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థులకు పాక్షిక విజయం దక్కినట్టు అయింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఈ రిజర్వేషన్లను ప్రభుత్వం 2018లో నిలిపివేసింది. అయితే ఈ ఏడాది జూన్‌లో బంగ్లాదేశ్ హైకోర్టు కోటాను పునరుద్ధరించింది. దీంతో విద్యార్థులు ఆందోళనలు చేపట్టడంతోపాటు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. రిజర్వేషన్ల కోటాపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో దేశ వ్యాప్తంగా విధించిన కర్ఫ్యూను ఆదివారం పొడిగించారు.

### మా తలుపులు తెరిచే ఉంటాయి: మమత

బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులపై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. కష్టాలతో పొరుగు దేశం నుంచి వచ్చే వాళ్లకు తమ రాష్ట్రం తలుపులు తెరిచే ఉంటాయని, వారికి ఆశ్రయం ఇస్తామని ఆదివారం పేర్కొన్నారు.

## అమెరికాలో మరో భారతీయుడి హత్య

- ఆగ్రా యువకుడిని కాల్చిచంపిన దుండుగుడు
- కొద్ది రోజుల క్రితమే యువకుడికి పెండ్లి

వాషింగ్టన్, జూలై 21: అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో మంగళవారం రోడ్డుపై జరిగిన ఓ ఘర్షణలో భారత సంతతికి చెందిన కొత్తగా పెండ్లయిన యువకుడు గవిన్ దాసర్ (29) మృతి చెందాడు. ఆగ్రాకు చెందిన గవిన్ తన మెక్సికన్ భార్యతో కలిసి కారులో ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. గవిన్‌కు వివియానా జమోరాతో గత నెల 29న పెండ్లి జరిగింది. ఓ కారు డ్రైవర్‌తో జరిగిన ఘర్షణలో జరిగిన కాల్పుల్లో గవిన్ ప్రాణాలు కోల్పోయాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఒక సాక్షి తీసిన వీడియోలో గవిన్ కారు డ్రైవర్‌పై కోపంతో అరుస్తున్న దృశ్యం కనిపించింది. గవిన్ తన చేతిలోని తుపాకీతో కారు తలుపును తట్టగానే కారు డ్రైవర్ మూడు సార్లు గవిన్‌పై కాల్పులు జరిపాడు. వెంటనే గవిన్ కుప్పకూలిపోయాడు. నిందితుడు వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. అనుమానితుడిని ప్రశ్నించిన పోలీసులు ఆ తర్వాత అతడిని వదిలేశారు. నిందితుడు ఆత్మ రక్షణ కోసం కాల్పులు జరిపి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నది.

# 'డిప్యూటీ స్పీకర్' విపక్షానికే ఇవ్వాలి

- అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాల డిమాండ్
- నీట్ లీకేజీ తదితర అంశాలపై చర్చకు పట్టు
- నేటి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జూలై 21: సోమవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సభ సంప్రదాయాలకు అనుగుణంగా లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు ఇవ్వాలని విపక్ష ఇండియా కూటమి పార్టీలు డిమాండ్ చేశాయి. నీట్ యూజీ సహా ఇతర పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం, కన్వర్ యాత్ర నేపథ్యంలో యూపీ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై చర్చకు అనుమతించాలని విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని కోరాయి. జమ్ముకశ్మీర్‌లో పెరిగిన ఉగ్రదాడులు, మణిపూర్ పరిస్థితి, రైలు ప్రమాదాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలపై చర్చకు అవకాశం ఇవ్వాలని విపక్ష పార్టీలు కోరినట్టు కాంగ్రెస్ ఎంపీ కే సురేశ్ పేర్కొన్నారు.

### బీహార్, ఏపీ, ఒడిశాలకు ప్రత్యేక హోదా డిమాండ్లు

బీహార్, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలకు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆయా రాష్ట్రాలకు చెందిన పార్టీలు డిమాండ్ చేశాయి. బీహార్‌కు చెందిన అధికార జేడీయూ, ప్రతిపక్ష ఆర్జేడీ, ఏపీకి చెందిన విపక్ష వైఎస్ఆర్‌సీపీ, ఒడిశాకి చెందిన ప్రతిపక్ష బీజూ జనతాదళ్(బీజేడీ) ఈ డిమాండ్‌ను అఖిలపక్ష సమావేశం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ముందుంచాయి.

## 2050 నాటికి వృద్ధుల జనాభా రెట్టింపు

### భారత్‌లో పరిస్థితిపై యూపీఎన్ఎఫ్‌సీఏ అంచనా

న్యూఢిల్లీ: భారత్‌లో 2050 నాటికి వృద్ధుల జనాభా రెట్టింపు కావొచ్చని జనాభా కార్యక్రమాల ఐరాస నిధి(యూఎన్ఎఫ్‌పీఏ) అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఆరోగ్యం, ఇండ్లు, పెన్షన్లపై ఎక్కువ పెట్టుబడులు అవసరమని ఆ సంస్థ ఇండియా చీఫ్ ఆండ్రియా వొజ్నర్ తెలిపారు. ఒంటరిగా నివసిస్తూ పేదరికం ఎదుర్కొనే మహిళలను ఆదుకోవడానికి ఈ చర్యలు అవసరమని ఆమె తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఆమె ఇటీవల పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. భారత్‌లో 2050 నాటికి 60 ఏండ్లకు పైబడిన వృద్ధుల సంఖ్య 34.60 కోట్లకు చేరుకోవచ్చని ఆమె అంచనా వేశారు.

## చైనాలో ప్రభావం చూపని 'క్రౌడ్ స్ట్రైక్'

### సొంత పటిష్ట సాంకేతిక వ్యవస్థే కారణం!

బీజింగ్, జూలై 21: మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య (క్రౌడ్ స్ట్రైక్) ప్రపంచ దేశాలను కుదిపేసినా.. చైనాపై ప్రభావం చూపించ లేదు. రెండు రోజుల క్రితం 'క్రౌడ్ స్ట్రైక్' కారణంగా ప్రపంచవ్యాప్తంగా 85 లక్షల కంప్యూటర్లలో సమస్య తలెత్తింది. కంప్యూటర్లలో బ్లూ స్క్రీన్ ఆఫ్ డెత్ ఎర్రర్ కనిపించటంతో.. సిస్టమ్స్ షట్‌డౌన్ అయ్యాయి. దీంతో వ్యాపార, వాణిజ్య సంస్థలు, విమాన సర్వీసులు, బ్యాంక్ సేవలు స్తంభించిపోయాయి. కానీ పొరుగు దేశం.. చైనాపై ప్రభావం పెద్దగా కనిపించలేదు. అక్కడి విమాన సర్వీసులు, బ్యాంకుల్లో సేవలు ఎప్పటిలాగే కొనసాగాయి. చైనాలో చాలా తక్కువ కంపెనీలు 'క్రౌడ్ స్ట్రైక్'ను వినియోగించటం దీనికి కారణమని తెలుస్తున్నది. అంతేగాక గ్లోబల్ క్లౌడ్ సర్వీసులను ఆ దేశంలోని స్థానిక సంస్థలే నిర్వహించటమూ చైనాకు కలిసివచ్చింది. దీనికి తోడు సైబర్ ముప్పు, సాంకేతిక సమస్యలను ఎదుర్కొనేందుకు చైనా సొంతంగా ఏర్పాటుచేసుకున్న పటిష్ట సాంకేతిక వ్యవస్థ ముఖ్య కారణమని నిపుణులు చెబుతున్నారు.

## కార్పొరేట్ సంస్థలతో ఐసీఏఆర్ ఒప్పందాలపై అభ్యంతరాలు

బెంగళూరు, జూలై 21: అమెజాన్, బేయర్, సింజెంటా వంటి బడా కార్పొరేట్ సంస్థలతో పలు ఒప్పందాలు చేసుకోవాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) నిర్ణయం తీసుకోవడంపై రైతులు, వ్యవసాయ, పర్యావరణ శాస్త్రవేత్తలు, నిపుణులు, సామాజిక కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. విస్తృత సంప్రదింపులు లేకుండా ఈ నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, దీని వలన రైతుల హక్కులు దెబ్బతిటాయని విమర్శిస్తున్నారు. కార్పొరేట్ సంస్థతో ఒప్పందాలు రద్దు చేయాలని, అలాంటి నిర్ణయాలకు సంబంధించిన అన్ని వివరాలను బహిర్గతం చేయాలని ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ హిమాన్షు పాథక్‌కు రాసిన లేఖలో పలువురు విద్యావేత్తలు, పర్యావరణవేత్తలు డిమాండ్ చేశారు. విషపూరిత ఉత్పత్తుల వ్యాపారంతో అపఖ్యాతి పాలైన ఓ కంపెనీతో సహా పలు ప్రైవేటు కార్పొరేషన్లతో జట్టు కట్టేందుకు ఐసీఏఆర్ ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ఈ లేఖపై 451 మంది సంతకాలు చేశారు.

## 25 వేళ్లతో అరుదైన శిశువు జననం

బాగల్‌కోట్: కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లా బనహట్టి తాలుకాలో 25 వేళ్లతో అరుదైన మగ శిశువు జన్మించాడు. క్రోమోజోములో మార్పుల వల్లే ఇలాంటి అరుదైన ఘటనలు జరుగుతుంటాయని వైద్యులు తెలిపారు. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వేళ్లతో జన్మించడాన్ని పాలిడక్టీల్లో అంటారని వివరించారు. శిశువు కుడి చేతికి ఆరు వేళ్లు, ఎడమ చేతికి ఏడు వేళ్లు, రెండు కాళ్లకు చెరో ఆరు వేళ్లు ఉన్నాయని వైద్యులు తెలిపారు. తమ గ్రామ దేవత భువనేశ్వరి దేవి ఆశీర్వాదం వల్లే అరుదైన శిశువు తమ ఇంట్లో జన్మించాడని శిశువు కుటుంబం సంతోషిస్తున్నది. శిశువును చూసేందుకు భారీగా ప్రజలు తరలివస్తున్నారు.

# పురుషులు లావుంటే వీర్యం పలుచనవుతుంది!

### ఎలుకలపై జరిపిన పరిశోధనలో వెల్లడి

హైదరాబాద్, జూలై 21: పురుషుల ఊబకాయం వారి వీర్య కణాల సంఖ్య క్షీణతపై ప్రభావం చూపుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. కాలిఫోర్నియా రివర్‌సైడ్ యూనివర్సిటీ పరిశోధకులు చేసిన ఈ పరిశోధన వివరాలు జర్నల్ ఆఫ్ న్యూరోసైన్స్‌లో ప్రచురితమయ్యాయి. ఊబకాయుల సంఖ్య పెరుగుతున్న భారత్‌లో ఈ సమస్య ప్రభావం ఎక్కువని తెలిపింది. దక్షిణాదిలో ఈ సమస్య మరీ ఎక్కువని వెల్లడించింది. మగవారిలో ఊబకాయానికి, లైంగిక గ్రంథులు తక్కువగా హార్మోన్లు విడుదల చేయడానికి సంబంధం ఉందని.. ఇది టెస్టోస్టిరాన్ స్థాయిని, వీర్య కణాల సంఖ్యను తగ్గిస్తుందని తెలిపింది. మెదడులోని కీలక భాగమైన హైపోథాలమస్ సంతానోత్పత్తిని నియంత్రిస్తుందని.. సంతానోత్పత్తికి అవసరమైన హార్మోన్లను విడుదల చేసే పిట్యూటరీ గ్రంథిని ప్రభావితం చేస్తుందని తాజా పరిశోధన వివరించింది. ఎక్కువ కొవ్వు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల హైపోథాలమస్‌లో నిరంతర మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపింది. ఈ మార్పుల వల్ల టెస్టోస్టిరాన్ ఉత్పత్తి తగ్గుతుందని.. ఇది వీర్య కణాల క్షీణతపై ప్రభావం చూపిస్తుందని తెలిపింది. ఎలుకలపై ఈ అధ్యయనం నిర్వహించినట్టు పరిశోధకులు తెలిపారు.

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | MYTHRI జగదాంభ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | సెన్సేషన్ సినిమాస్ - ఖైతరాబాద్ 11.15,6.30
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30 | రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15 | అంజలి - సికింద్రాబాద్, తార్నాక - ఇ.సి.ఐ.ఎల్ | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.45

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,5.05,8.30,10.55
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30,5.10,7.40
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.40,7.40,11.00
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.35,7.50,10.20
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.25,1.45,4.40,7.50,11.10
PVR గలేలియా - పంజాగుట్ట 10.20,1.40,7.10,10.30
PVR ఎర్రమంజిల్ 10.20,4.20,7.40,11.00
PVR మూసారంబాగ్ 11.05,.4.35,7.20,10.20
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,7.40,11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,7.50,11.10
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.00,7.10,10.30
PVR ఎస్2 - మల్లాపూర్ 12.30,3.50,7.10,10.30

INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.50,4.10,7.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.15,4.10,7.30,10.50
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 10.20,4.20,10.40
INOX పత్వనెక్లిస్ - కవాడిగూడ 1.50,7.30,10.50
INOX అశోక - వైజంక్షన్ 11.15,1.00,7.10,10.30
మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 12.00,3.20,6.35,9.45
మీరజ్ - ఐడిపిఎల్ 1.20,4.30,7.40,10.50
మీరజ్ - చందానగర్ 12.50,4.10,7.30,10.50
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 12.00,3.50,7.10,10.30
లక్ష్మీసరసింహా- మియాపూర్ 11.00,1.00,7.00,10.30
Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి 1.50,5.05,7.50,11.10
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి 10.30,1.35,4.10,7.45,11.00

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45,4.15,7.50,11.05
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 1.35,4.15,7.40,11.05
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 7.40,11.10
ఏసీ స్క్వేర్-ఉప్పల్ 10.00,1.20,4.05,7.55,10.30
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 5.00,10.40
MULTIPLEX విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 1.45,4.45,7.45
అమీర్‌పేట్ 9.55,1.05,4.15,7.25,10.35
AMB గచ్చిబౌలి 9.20,12.30,4.20,7.25,10.25
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.15,1.40,4.30,7.55,11.00
CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.25,2.45,6.20,9.40

ఆర్.సి.పురం 1.45,4.10,7.35,10.50
రాధిక- కాప్రా 10.00,4.30,7.55,11.00
చందానగర్ 10.05,1.20,4.25,7.45,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.10,4.20,7.35,10.45
GPK జిపిఆర్ - కూకట్‌పల్లి 7.25,10.30
సినీస్టార్ - కొంపల్లి 10.25,1.45,4.15,7.30,10.55
MOVIETIME ప్లాటినమ్- అమీర్‌పేట్ 1.40,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.30,4.30,8.15,10.45
AMR మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
అపర్ణ - నల్లగండ్ల 11.45,1.50,4.30,7.35,10.40

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ | SVC లక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్
తారకరామ - కాచిగూడ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
ASIAN శివసంత - బిల్‌సుఖ్‌నగర్
ASIAN ఏసీఏస్క్వేర్ ఎ/సి - కొంపల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
జెపి ఎ/సి - చందానగర్
షా కాంప్లెక్స్ - చింతల్
ASIAN cine ఏసీమార్ట్ - ఆర్.సి.పురం
ఎం.జె.ఆర్ - నారపల్లి
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేలియా - పంజాగుట్ట
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్

AMB ఎఎఎ - అమీర్‌పేట్
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ పినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ పినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ పినిమాస్ - చందానగర్
అపర్ణ పినిమాస్ - నల్లగండ్ల
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
లక్ష్మీనరసింహా - మియాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX పత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వైజంక్షన్
AMB ఎఎంఆర్ - మౌలాలి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌మాల్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
ASIAN cine ఏసీ స్క్వేర్ - ఉప్పల్
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్
GPK జిపిఆర్ - కూకట్‌పల్లి

పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | SVC ఈశ్వర్ - అత్తాపూర్
మెగా ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ | SVC సంగీత - ఆర్.సి.పురం
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీరమణ 70 - అంబర్‌పేట
విజేత 70 ఎ/సి - బోరబండ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
వైజయంతి ఎ/సి - నాచారం | సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్
సూపర్ ఎ/సి - బాలాపూర్ | తాక్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
సాయిరంగ ఎ/సి - మియపూర్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
సాయిపూజా ఎ/సి - సూరారం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ | శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ | GLOBAL CINEMAS LLP



UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డీ)
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట్ 11.05,2.45,6.30,10.10
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
గోకుల 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.05,1.05,3.45,7.15,10.45PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.50,1.15,3.30,7.00,10.30
ఏసీఏస్క్వేర్ ఎ/సి - కొంపల్లి 10.20,12.30,3.55,7.20,10.45PM
శివసంత ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30PM
ఏషియన్‌శక్తి ఎ/సి - కాప్రా 11.00,2.15,6.00,9.15PM
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.15,1.05,3.50,7.35,10.40PM
రాధిక ఎ/సి - కాప్రా 10.05,1.05,4.25,7.35,10.55
జెపి పినిమా ఎ/సి - చందానగర్ 10.00,1.05,4.20,7.25,10.45PM
షా కాంప్లెక్స్ ఎ/సి- చింతల్ 11.00,2.45,6.15,9.45PM
cine ఏసీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,12.30,3.55,7.20,10.45
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.20,12.55,4.10,7.20,10.40PM
PRASADS ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,10.30PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డి) 12.15,7.05,10.50
PVR పెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 2డి) 11.00,6.30,10.15 (హిందీ 2డి) 2.45PM
PVR ఇనార్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డి) 10.05,7.25,11.00 (హిందీ 2డి) 1.50PM
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి) 11.30,3.15,7.00,10.45 (తెలుగు 2డి) 10.00AM (హిందీ 2డి) 1.45
PVR నెక్స్ గలేలియా - పంజాగుట్ట (తెలుగు 3డి) 10.00,1.45,6.20,10.05 (హిందీ 2డి) 4.30PM